క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి


ప్రచారం చేస్తున్న ఎంపీపీ రమాదేవి

జూలపల్లి: పేదలు, బడుగు బలహీనవర్గాలు అభివృద్ధి చెందాలంటే బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమవుతుందని ఎంపీపీ రమాదేవి అన్నారు. మండలంలోని వెంకట్రావుపల్లెలో ఆదివారం బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి, కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ఇంటింటా బొట్టు పెట్టి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో సర్పంచ్ రాధ, ఎంపీటీసీ శ్రీలత, నాయకులు వెంకట్రావు, పల్లె ప్రసాద్, మచ్చ యాదగిరి, భూమయ్య, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

పుట్ట మధుకు మద్దతు తెలపాలి


మాట్లాడుతున్న నాయకులు

మంథని: రాబోయే ఎన్నికల్లో జెడ్పీచైర్మన్ పుట్ట మధుకు బడుగు, బలహీన వర్గాల మద్దతు తెలిపి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని మున్నూరుకాపు సంఘం నాయకులు కోరారు. మంథని ప్రెస్ క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న మున్నూరుకాపు సంఘం నాయకులు, ఇతర బడుగు బలహీన వర్గాల నాయకులు మద్దతు తెలిపాలని, బడుగు బలహీన వర్గాల సమస్యలు అసెంబ్లీలో వినిపించాలంటే, పుట్ట మధును ఎమ్మెల్యేగా గెలిపించుకుంటేనే సాధ్యమవుతుందన్నారు. మున్నూరుకాపు యువత రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజీవ్ పటేల్, మున్నూరుకాపు డెవలప్మెంట్ ఫోరం రాష్ట్ర ఫోరం అధ్యక్షుడు ఎడ్ల రవి పటేల్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్, అన్ని సంఘాల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోపాల సుమన్, మున్నూరుకాపు జిల్లా అధ్యక్షుడు మల్క రామస్వామి, కొత్త శ్రీనివాస్, ఆకుల కిరణ్, శ్రీపతి బానయ్య, పుట్ట ముకేశ్, క్రాంతి, సురేశ్, ప్రణీత్, బండారి అనిల్, రాజ్‌కుమార్, చందు, తోటరాజు, బొడ్డు శేఖర్, సాగర్ల రాజు, పెరుక చందు, ఇమ్మడి మోహన్ పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక

రామగిరి: మండలంలోని కల్వచర్ల గ్రామంలో ఆదివారం మున్నూరుకాపు సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా బూస బాపు, గౌరవ సలహాదారులుగా తోట కిష్టయ్య, రాపెల్లి శంకరయ్య, అధ్యక్షుడు గారెండ్ల కొమురయ్య, ఉపాధ్యక్షుడిగా సైండ్ల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా మంగళారపు రాజయ్య, కోశాధికారిగా చిందం శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా రేండ్ల మధుసూదన్, కార్యవర్గ సభ్యులుగా కొట్టె రాయమల్లు, రాపెల్లి పోశాలు, బూస రాజయ్య, జాపతి శ్రీనివాస్, రౌతు కిష్టయ్య, కొప్పుల రాజమౌళి, బోనాల రాజయ్య, దోనేటి శంకరయ్యను ఎన్నుకున్నారు.

లక్కారం కమిటీ..

ముత్తారం: మండలంలోని లక్కారం మున్నూరుకాపు గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బర్ల రాజు, ఉపాధ్యక్షుడిగా బర్ల శ్రీనివాస్, కోశాధికారి పసునూటి లింగయ్య, సహాయ కార్యదర్శి ఒద్ది భూలక్ష్మి, ప్రధాన కార్యదర్శి దేవరకొండ బుచ్చయ్య, కార్యదర్శి బర్ల రాజేందర్, కార్యవర్గ సభ్యులుగా పసునూటి శ్రీనివాస్, బర్ల సదానందం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ ఎన్నిక కమిటీ సభ్యులను సన్మానించారు.

జ్యోతిబాపూలే జాతీయ అవార్డు అందుకున్న శంకర్



గోదావరిఖనిటౌన్: బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏటా సామాజిక వేత్తలకు ఇస్తున్న జాతీయ అవార్డుకు గోదావరిఖనికి చెందిన సామాజిక వేత్త పద్మశాలి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఆడెపు శంకర్ ఎంపికయ్యారు. కాగా ఆదివారం న్యూఢిల్లీలో ఆంధ్రా అసోసియేషన్ ఆడిటోరియంలో బహుజన రైటర్స్ నేషనల్ కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులు బీఎస్పీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా శంకర్ అవార్డు అందుకున్నారు.

పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ

సుల్తానాబాద్: పట్టణంలోని పాత జెండా వద్ద మున్సిపల్ కార్మికులకు బతుకమ్మ పండుగ కానుకగా మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ బిరుదు సమత చీరలు పంపిణీ చేశారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు గృహంలో మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు హాజరై చీరలు పంపిణీ చేశారు.


యైటింక్లయిన్‌కాలనీ: గణేశ్‌నగర్‌లో అమ్మవారికి పూజలు


సుల్తానాబాద్‌లో పూజలు


కాల్వశ్రీరాంపూర్: మంగపేటలో పూజలు


రామగుండం జెన్‌కో గ్రౌండ్‌లో..


ఓదెల: కొలనూర్‌లోని శివాలయంలో..


జ్యోతినగర్: ఎన్టీపీసీ పీటీఎస్‌లో పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ సుజాత


కమాన్‌పూర్: బాపూజీనగర్‌లో అమ్మవారికి పూజలు

కొలువుదీరిన దుర్గాదేవి

జిల్లావ్యాప్తంగా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవ కమిటీలు ఆదివారం దుర్గాదేవి విగ్రహాలను ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు.

\- సాక్షి నెట్‌వర్క్


జ్యోతినగర్: మంగళహారతులతో స్వాగతం


రామగిరి: సెంటినరీకాలనీ జోన్-1లో..

వైభవంగా శ్రీవేణుగోపాలస్వామి రథోత్సవం


రథోత్సవం ఎదుట హోమం నిర్వహణ

సుల్తానాబాద్: దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. ఆదివారం పల్లా వంశస్తులు వారి సొంత ఖర్చు రూ.4.50లక్షలతో రథం తయారు చేయించారు. ఈ రథానికి రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలో స్వామివారి శోభాయాత్ర ఊరేగింపు నిర్వహించారు. అనంతరం పూజారి శ్రవణ్‌కుమార్ హాజరైన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ పల్లా మురళి, డైరెక్టర్లు సర్వేశ్, మల్లికార్జున్, గుజ్జ అశోక్‌రావు, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా మాజీ అధ్యక్షుడు కోలేటి మారుతి, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదూరి ప్రసాద్, జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళా సంఘం అధ్యక్షురాలు పల్లా అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి దిశగా మేనిఫెస్టో


క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

జ్యోతినగర్: రాష్ట్రాభివృద్ధి దిశగా 2023 ఎన్నికల మేనిఫెస్టో ఉందని రామగుండం డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్‌రావు అన్నారు. ఆదివారం 2023 ఎన్నికల మేనిఫెస్టోను కేసీఆర్ విడుదల చేసిన సందర్భంగా ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్‌లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రాష్ట్రంలో మూడోసారి బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కల్వచర్ల కృష్ణవేణి, కుమ్మరి శ్రీనివాస్, రమణారెడ్డి, నాయకులు బుర్ర శంకర్‌గౌడ్, రాంపల్లి శ్రీనివాస్, దాసరి ఆనంద్, గొడుగు శ్రీనివాస్, పర్వతాలు, కుసుమ వెంకటేశ్, సత్తార్ ఖాన్, మల్లేశం, అశోక్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ మేనిఫెస్టోపై నాయకుల హర్షం


రామగిరి: సెంటినరీకాలనీలో సంబరాలు


కాల్వశ్రీరాంపూర్‌లో..

కమాన్‌పూర్: సీఎం కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టోలో రాష్ట్ర ప్రజలకు అనుకూలంగా పథకాలను రూపొందించడాన్ని హర్షిస్తూ మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

కాల్వశ్రీరాంపూర్: సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోతో రైతులు, మహిళల పక్షపాతిగా మరోమారు ముద్ర వేసుకున్నారని ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్, జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం కాల్వశ్రీరాంపూర్ బస్టాండ్‌లో సంబరాలు జరుపుకున్నారు.

ముత్తారం: ముత్తారంలో బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. పేద ప్రజలకు అనుకూలంగా బీఆర్‌ఎస్ మేనిఫెస్టో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టడం హర్షణీయమని ఆనందం వ్యక్తం చేశారు. ఎంపీపీ జక్కుల ముత్తయ్యపటేల్, సర్పంచుల ఫోరం మండల కన్వీనర్ నూనె కుమార్, రైతుబంధు మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి, పీఏసీఎస్ చైర్మన్ రాజిరెడ్డి, వైస్ ఎంపీపీ రవీందర్‌రావు, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పాల్గొన్నారు.

గోదావరిఖని: కోఆప్షన్ సభ్యురాలు తస్నీంభాను ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు.

రామగిరి: సీఎం కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోపై హర్షం వ్యక్తం చేస్తూ మండల అధ్యక్షుడు శెంకేశి రవీందర్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్, టీబీజీకేఎస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.

ధర్మారం: బీఆర్‌ఎస్ ధర్మారం మండల అధ్యక్షుడు రాసూరి శ్రీధర్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.

కాంగ్రెస్‌తోనే అన్నివర్గాలకు సంక్షేమ ఫలాలు

రామగిరి: కాంగ్రెస్‌తోనే అన్నివర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతుతాయని, ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతియాదవ్ అన్నారు. ఈ మేరక ఆయన ఆదివారం మండలంలోని లద్నాపూర్, సెంటినరీకాలనీలో కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గ అభివృద్ధికి శ్రీధర్‌బాబును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రొడ్డ బాపు, కన్వీనర్ మహేశ్వర్‌రావు, ప్రచార కమిటీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్, పన్నూర్ ఎంపీటీసీ కొప్పుల గణపతి, టౌన్ అధ్యక్షుడు కాటం సత్యం, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్, ఐఎన్‌టీయూసీ ఆర్జీ-3 డివిజన్ అధ్యక్షుడు కోట రవీందర్‌రెడ్డి, నాయకులు వనం రాంచందర్‌రావు, బండారి సదానందం, కన్నూరి శ్రీనివాస్, నవీన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీతో బహుజనులకు రాజ్యాధికారం


ఉప్పరపల్లెలో ప్రచారం చేస్తున్న దాసరి ఉష

ఓదెల: బహుజనులకు రాజ్యాధికారం బీఎస్పీతో సాధ్యమవుతుందని బీఎస్పీ నియోజకవర్గ అభ్యర్థి దాసరి ఉష అన్నారు. మండలంలోని ఉప్పరపల్లె గ్రామంలో ఆదివారం మన ఊరు మన ఉష కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ, బీఆర్‌ఎస్ దోపిడీ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా బీఎస్పీకి ఓటెయ్యాలని కోరారు. బీఎస్పీ అమలు చేసే సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా మహిళా కన్వీనర్ పూరెల్ల స్వప్నగౌడ్, ఓదెల అధ్యక్షుడు జక్కుల వెంకటస్వామి, కార్యదర్శి ఆరెల్లి వెంకటేశ్, బీరం రవి, సాత్తూరి రాజేశం, తూడి సంపత్, కొలిపాక మహేశ్ పాల్గొన్నారు.

బీఎస్పీకి అవకాశమివ్వండి

పెద్దపల్లిరూరల్: బడుగు బలహీనవర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ప్రజాసేవ చేయాలనే ఆలోచనతో రాజకీయాల్లో వచ్చిన తనను ఆదరించి ఎన్నికల్లో ఓటువేయాలని బీఎస్పీ పెద్దపల్లి అభ్యర్థి దాసరి ఉష కోరారు. పెద్దపల్లి శివారు చందపల్లిలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

సంక్షేమ పథకాలతోనే అభివృద్ధి సాధ్యం


సన్మానం చేస్తున్న కౌన్సిలర్లు

సుల్తానాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలతోనే అభివృద్ధి సాధ్యమని ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని గొల్లపల్లి వార్డులో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కౌన్సిలర్లు కూకట్ల గోపి, గుర్రాల శ్రీనివాస్, పసెడ్ల మమత, సంపత్ తిరుపతి, పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గుణపతి, ముత్యం రమేశ్‌గౌడ్, ముత్యాలు, నాయకులు తిప్పారపు దయాకర్, ఆరెపల్లి రాకేశ్ పాల్గొన్నారు.

కొప్పుల ఈశ్వర్ గెలవాలని పూజలు


పూజలు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ధర్మారం: బీఆర్‌ఎస్ ధర్మపురి అభ్యర్థి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శాసనసభ ఎన్నికల్లో 50వేల మెజార్టీతో గెలుపొందాలని బీఆర్‌ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ధర్మారం మండలం బొట్లవనపర్తి సర్పంచు రెడపాక ప్రమీల ఆధ్వర్యంలో ఆ గ్రామ బీఆర్‌ఎస్ నాయకులు పెద్దయ్య దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ ప్రమీల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మంచిర్యాల జిల్లా దండెపల్లి మండలం పెద్దయ్య దేవస్థానానికి వెళ్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రెడపాక శ్రీనివాస్, వినోద్, పోశయ్య, భూమయ్య, ప్రశాంత్, ఎనగందుల అజయ్, కల్యాణ్, కాంపెల్లి ప్రభాకర్, విష్ణు, అఖిల్, పెద్దయ్య పాల్గొన్నారు.

పెద్దపల్లిలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం


ర్యాలీలో పాల్గొన్న విజయరమణారావు

పెద్దపల్లిరూరల్: రానున్న ఎన్నికల్లో పెద్దపల్లిలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి విజయరమణారావు అన్నారు. కాంగ్రెస్ అధిష్టానం విజయరమణారావు అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిన నేపథ్యంలో ఆదివారం పార్టీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించిన బైక్‌ర్యాలీలో మాట్లాడారు. నాయకులు శ్రీనివాస్, సారయ్య, సంపత్, సుభాష్, విజయేందర్‌రెడ్డి ఉన్నారు.

కాంగ్రెస్‌కు ఓటెయ్యండి

సుల్తానాబాద్: అవినీతి, అక్రమాలకు ముక్కుతాడు వేయాలంటే కాంగ్రెస్‌ను ఆదరించి ఓటు వేయాలని పార్టీ అభ్యర్థి పీసీసీ ఉపాధ్యక్షుడు విజయరమణారావు కోరారు. మండల కేంద్రంలో సింగిల్‌విండో చైర్మన్, కేడీ సీసీబీ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్‌తో పాటు డైరెక్టర్లు కూకట్ల ఓదెలు, మేకల రాజయ్య, బండ గోపాల్ యాదవ్, పోతర్ల కమలమ్మ బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మారావేణి లచ్చయ్య యాదవ్ పెద్దపల్లి మండలం నిట్టూరు, నిమ్మలపల్లి నుంచి ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో పార్టీ ప్రజా ప్రతినిధులు ప్రకాష్‌రావు, అన్నయ్యగౌడ్, దామోదర్‌రావు, కుమార్ కిషోర్, అబ్బయ్యగౌడ్, పన్నాల రామన్న, టీకే ప్రభాకర్, నోముల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ప్రజలను మోసం చేసింది

ఎలిగేడు: తొమ్మిదిన్నర ఏళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయరమణారావు అన్నారు. ఎలిగేడు మండలం ధూళికట్టలో ఆదివారం హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో భాగంగా పల్లెపల్లెకూ విజ్జన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటా తిరుగుతూ ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ చేతిగుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ర్యాకల్‌దేవుపల్లికి చెందిన యువకులు కాంగ్రెస్‌లో చేరారు. మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వర్‌రావు, ఉపసర్పంచ్ కోరుకంటి వెంకటేశ్వర్‌రావు, మాజీ జెడ్పీటీసీ తార, మాజీ సర్పంచులు పర్శరాములుగౌడ్, పి.పర్శరాములు, సింగిల్ విండో డైరెక్టర్ పుల్లారావు, నాయకులు సంతోష్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, వామన్‌రావు పాల్గొన్నారు.

కేటాయించిన స్థలాల్లోనే పార్కింగ్ చేయాలి


టోయింగ్ ద్వారా వాహనం తరలింపు

గోదావరిఖని: పండుగ వేళల్లో ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న క్రమంలో వాహనదారులు తమకు కేటాయించిన స్థలాల్లోనే పార్కింగ్ ఏర్పాటు చేసుకోవాలని గోదావరిఖని ట్రాఫిక్ సీఐ టి.ప్రవీణ్‌కుమార్ సూచించారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో రాంగ్ పార్కింగ్ చేసిన వాహనాలను ఆదివారం టోయింగ్ ద్వారా పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వాహనదారులు వారికి కేటాయించిన స్థలంలోనే పార్కింగ్ చేసుకోవాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే ఈ చలాన్ ద్వారా జరిమానా విధించడమే కాకుండా టోయింగ్ వెహికల్ ద్వారా వాహనాన్ని సీజ్ చేసి స్టేషన్‌కు తరలిస్తామని ఆయన పేర్కొన్నారు.

కారుకే ప్రజాదరణ పెరుగుతోంది


ప్రచారంలో ఎమ్మెల్యే దాసరి సతీమణి పుష్పలత

ఓదెల: సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలిచాయని, పెద్దపల్లిలో కారుకే ప్రజాదరణ పెరుగుతోందని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సతీమణి దాసరి పుష్పలత అన్నారు. ఓదెలలో ఆదివారం ఆమె ఇంటింటా ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో రోడ్ల సౌకర్యాలు, మంచినీటి వసతి, రైతువేదిక నిర్మాణాలు, వాగులపై వంతెనల నిర్మాణం జరిగాయన్నారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఎంపీపీ కునారపు రేణుకదేవి, ఓదెల టెంపుల్ డైరెక్టర్ డాక్టర్ సతీశ్, గ్రామశాఖ అధ్యక్షుడు పోలోజు రమేశ్, మాజీసర్పంచు ఆకుల మహేందర్, ఉపసర్పంచు తీర్థాల కుమార్, నాయకులు చింతం మొగిలి, రవిగౌడ్, కుమార్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో సంబరాలు


రామగుండం: టపాసులు కాల్చుతున్న నాయకులు

రామగుండం: రామగుండం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్‌కు ఆదివారం సీఎం కేసీఆర్ బీఫాం ఇవ్వడంతో రామగుండంలో పార్టీ శ్రేణులు సంబరాలు జరిపారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్, కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్, ఉప్పరి లక్ష్మణ్, ఇసంపెల్లి తిరుపతి, మాడిశెట్టి రవీందర్ ఉన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: బీఆర్‌ఎస్ యైటింక్లయిన్ కాలనీ నాయకులు కేసీఆర్, కేటీఆర్, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం స్థానిక తెలంగాణ చౌరస్తాలో సంబరాలు జరుపుకున్నారు. కార్పొరేటర్లు సాగంటి శంకర్, కిషన్ రెడ్డి, కాలనీ పట్టణ అధ్యక్షుడు సదయ్య, టీబీజీకేఎస్ ఆర్జీ-2 వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, విజయ, గోపాల్‌రావు, రాంచందర్, రాకేశ్, బాలరాజు, మల్లారెడ్డి, కుమార్‌నాయక్, వలియోద్దీన్, కుమార్‌యాదవ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు


గోదావరిఖని: సంబరాల్లో కాంగ్రెస్ నాయకులు

గోదావరిఖని: రామగుండం కాంగ్రెస్ టికెట్ ఎంఎస్ రాజ్‌ఠాకూర్‌కు కేటాయించటంపై ఆదివారం స్థానిక ప్రధాన చౌరస్తాలో టపాసులు పేల్చి సంబరాలు జరిపారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు లింగస్వామి, రవికుమార్, రాజేశ్, మహంకాళిస్వామి, రవికుమార్, ముస్తాఫా, తేజస్విని, రాజేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: కాంగ్రెస్ అధిష్టానం రామగుండం నియోజకవర్గం తరపున పోటీ చేసేందుకు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు టికెట్ కేటాయించినట్లు ప్రకటించడంతో కాలనీ కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. స్థానిక తెలంగాణ చౌరస్తాలో బాణసంచా కాల్చి మిఠాయిలు పంచారు.

రామగుండం: డీసీసీ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్‌ఠాకూర్‌ను రామగుండం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆదివారం కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది. రామగుండం, అంతర్గాం మండల కేంద్రాల్లో పార్టీ శ్రేణులు మిఠాయిలు పంచి సంబరాలు జరిపారు.

సుల్తానాబాద్: పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయరమణారావును ప్రకటించడంతో సుల్తానాబాద్‌లో ఆయన మద్దతుదారులు సంబరాలు చేసుకున్నారు.

ధర్మారం: కాంగ్రెస్ ధర్మపురి నియోజకవర్గ అభ్యర్థిగా అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు టికెట్ కేటాయించటంపై పార్టీ ధర్మారం మండల యువజన నాయకులు ఆదివారం సంబరాలు నిర్వహించారు.

ఓదెల: కాంగ్రెస్ పెద్దపల్లి టికెట్ మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావుకు కేటాయించడంపై పార్టీ మండల అధ్యక్షుడు ప్రేంసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. కొలనూర్‌లో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి రవి, రాజయ్య, రామకృష్ణ, అనిల్, నారాయణ పాల్గొన్నారు.